# సెకండ్ హ్యాండ్

గొల్లపూడి శైలజ

గడియారం 12 గంటలు కొట్టింది.

కుర్చీలో వెనక్కువాలి కూర్చున్నాడు విశ్వం. అతని చేతిలో సిగరెట్ పొగలు కక్కుతోంది. అతని కళ్లలో ఎర్రజీరలు స్పష్టంగా మెదులుతున్నాయి. అతని మనసు పదును పెట్టిన కత్తిలా సరసరలాడుతోంది.

పక్కన వున్న మంచం మీద గాఢనిద్రలో ఉంది అతని భార్య సరోజ. ఫాన్ గాలికి పల్చటి చీర అలలా ఎగురుతోంది. పైట అస్తవ్యస్తంగా ఉంది. కళ్లు చెదిరే అందంతో సుకుమారంగా నిద్రిస్తోంది.

ఆమెని చూస్తుంటే ప్రేమముంచుకు రావడం లేదు విశ్వానికి. హృదయం మండిపోతుంది. ఆమెని అగ్నిసాక్షిగా పెళ్లి చేసుకున్నాడతను. అయినా ఆమెని చూస్తే 'నాభర్య' అన్న పవిత్రభావం కలగడం లేదు.

బంధుమిత్రుల వెటకారాలు అతని మనసుని చాలా బాధపెట్టాయి. 'నీకేంటి గురూ విడో' మ్యారేజ్ చేసుకున్నావు. ఫస్ట్‌నైట్ ఘుమాయించి పోతుందనుకో. నువ్వేం కష్టపడక్కర్లేదు' ఇకిలించాడో స్నేహితుడు.

'దేశంలో కన్నెపిల్లలెవరూ దొరకలేదా నీకు పెళ్లి చేసుకోడానికి?' మూతి మూడువంకర్లు తిప్పింది టైపిస్ట్ సునంద.

'ఇది పర్మినెంటా? లేకపోతే నీకు నచ్చే పిల్ల దొరికేంతవరకేనా?' పలుకరించాడో పెద్దమనిషి.

ఇలాంటి వెక్కిరింతలు ఎన్నో.

విశ్వం తల తిరిగిపోయింది. తమ దాంపత్యం ఇంత అపహాస్యమైపోయిందా?

నలిగిన పువ్వుని తొందరపడి చేసుకున్నానా?

మునివేళ్లతో అశాంతిగా నుదురు రాసుకున్నాడు.

వేరే పొరపాటైతే భరించచ్చు. కొంతకాలానికి మర్చిపోవచ్చు. కానీ ఇది అలాకాదే. జీవితాంతం భరించాలి.

విధవరాలైన సరోజని పెళ్లి చేసుకుంటే అభ్యుదయ కాముకులు హర్షిస్తారు. ఆదర్శవాదులు ఆకాశానికెత్తుతారు. అందమైన అమ్మాయి తన భార్య అవుతుంది. ధనవంతురాలైన ఆమె రాకతో తమ అప్పులు తీరిపోయి తన చెల్లెళ్ళ సంసారాలు కుదుటపడతాయని అనుకున్నాడు. కానీ జీవితాంతం ఉండే చిత్రహింసని గ్రహించలేకపోయాడు.

తన మైకం కమ్మిన కళ్ళతో సీతాకోకచిలుకని చూశాడు. పరవశించాడు. కానీ గొంగళి పురుగు గుర్తు ఉండి ఉంటే సీతాకోకచిలుక అంటే నిజంగా అసహ్యం పుట్టేది.

జీవితంలో ఏది వున్నా లేకపోయినా నాది అనుకునే అపురూపమైన బంధం భార్యాపిల్లలు. తన భార్య పవిత్రంగా ఉండాలని ఆమె తన ఒక్కడి స్వంతమే కావాలనే స్వార్థం ప్రతి మగవాడికి తప్పకుండా ఉండి తీరుతుంది. ఇవన్నీ తెలిసీ తనెందుకు తొందరపడ్డాడు? అప్పుడు ఈ విధంగా ఎందుకు ఆలోచించలేకపోయాడు?

అప్పట్లో ఆవేశమే కానీ ఇన్ని ఆలోచనలు ఎక్కడివి? ఆర్థిక ఇబ్బందులు, బాధ్యత, బరువులు అన్ని వైపుల నుంచి సంకెళ్లతో నొక్కుతుంటే, ఐశ్వర్యం మీద ఆశకలిగి డబ్బు, అందం తన కళ్లకి పొరలు కప్పాయి. ఆవేశం పట్టలేక ఆదర్శాలు వల్లించాడు. ఆమె చేతి స్పర్శకోసం తహతహలాడి పోయాడు. ఇప్పుడు ఇంతదగ్గరగా ఉండి అర్థనగ్నంగా తన అందాల్ని చూపిస్తున్నా 'అందుకోవాలన్న కోర్కె పుట్టడంలేదెందుకనో?

భారంగా తలపట్టుకున్నాడు విశ్వం. తలతిప్పి భార్యకేసి చూశాడు.

భారంగా ఊపిరివిడుస్తూ నిశ్చింతగా నిద్ర పోతోందామె. ఆమె అందమైన వక్షం పొంగి చల్లారుతోంది. అసహనంతో ముఖం చిట్లించుకున్నాడు.

ఠంగ్ ఠంగ్‌మని గడియారం రెండు గంటలు కొట్టింది.

ఆఫీసులో పక్కసీటతను 'నా భార్య పేరు కూడా సరోజే. కానీ ఫస్ట్‌హ్యాండ్' అని వ్యంగంగా అనడం గుర్తొచ్చింది. అది సూటిగా అతని గుండెలకి గుచ్చుకుంది. కాలి గాయం చేసింది.

కోడలి వెంటవచ్చిన ఐశ్వర్యం చూసి నోరునొక్కుకుంది సత్యవతమ్మ. అంతేగానీ కొడుకు విధవరాలిని పెండ్లి చేసుకోవడం ఆవిడకి ససేమిరా ఇష్టంలేదు.

కుండెడు పాలు విరగడానికి 1 ఉప్పుకళ్ళు చాలు.

దానికితోడు భార్యే సర్వస్వం అన్నట్టు కొడుకు కోడలి కొంగుపట్టుకు తిరగడం ఆవిడకి మ కంటకప్రాయం అయిపోయింది.

ఇప్పుడు కొడుకు మనసు మారింది. అస మండే అగ్నిలా వున్న కొడుకు మనసుకి సమిధల వేసింది. నిప్పుకి గాలి తోడు.

అభాగిని అయిన సరోజ బ్రతుకు మ మొదటికొచ్చింది.

విశ్వం ప్రవర్తనలో క్రమంగా మార్పొస్తోంది అంతకాలం అందంగా కప్పుకున్న ఆదర్శ అన్న ముసుగు తొలిగి, ఊసరవెల్లిలా రంగుల మార్చి అతని నిజస్వరూపం క్రమంగా బయట రాసాగింది.

'నా కొడుక్కి రెండోపెళ్లి చేస్తాను. పిల్లాపి లేకుండా వాడు ఇంకా ఎన్నాళ్లుండాలలా? వాడే ఖర్మ చేసుకున్నాడని ఈ బైరాగి జీవితం?' అంటు అనుక్షణం మాటల్తో ఎత్తిపొడిచేది సత్యవతమ్మ

విశ్వం ప్రవర్తన పూర్తిగా మారిపోయిం భార్యని పురుగుని చూసినట్టు చూస్తున్నాడు. ఇంట సరోజ స్థితి సజీవశిల అయింది.

'మా కోడలికి పిల్లల్లేరు. అందుకనే మ అబ్బాయికి రెండోపెళ్లి చేస్తున్నాం' అని బాహాటం ఇరుగుపొరుగులతో చెప్తోంది సత్యవతమ్మ.

అంత నిరాశమయ జీవితంలో అంధకారం ఆశాకిరణంలా ఆ వార్త ఆమెని కొత్త ఆనంద నిందనే చెప్పాలి.

బిడ్డపుడితే అయినా భర్త ప్రవర్తనలో మార వస్తుందేమో అని ఆశించింది.

'నేను తల్లిని కాబోతున్నాను' చెప్పింది ఆ మామూలుగా.

ఉలిక్కిపడ్డాడు. 'వద్దు! కావటానికి వీల్లేదు' ని మహాపరాధం జరిగిపోయినట్టు, తన జీవి అపవిత్రమైనట్టు ముఖం అంతా చి పెట్టాడు.



ఆమెలోని సంతోషం క్షణాల్లో నీరుకారి పోయింది.

'ఎందుకని?'

'ఆ బిడ్డకి నేను తండ్రి కాను కాబట్టి.

హతాసురాలైంది. మనసు మూగబోయింది. హృదయం ఉండేలు దెబ్బతిన్న పిట్టలా గిజగిజ లాడింది.

'అయితే నన్నేం చెయ్యమంటారు?' నిబ్బరంగానే అడిగింది.

'శుభ్రంగా తీయించుకో. నువ్వు పిల్లల్ని కనకపోతే దేశానికొచ్చిన నష్టమేం లేదు' తీవ్రంగా వున్నాయతని మాటలు.

గిర్రున తిరిగి గదిలోకెళ్లిపోయిందామె. మంచం మీద పడుకుని కరువుదీరా ఏడ్చింది. ఉధృతం తగ్గింతర్వాత తీరిగ్గా ఆలోచించుకుంది.

ఇప్పుడు తనకేం లోటొచ్చిందని ఇలా బాధపడటం? ప్రేమగా చూసుకునే తలిదండ్రులున్నారు. కావలసినంత డబ్బుంది. మొదటిభర్త పోతే ఎలా ఉందో, అలాగే రెండవ భర్త కూడా లేడనుకుంటే సరి.

ఇందులో విశ్వం తప్పు మాత్రమేముంది? తరతరాల భర్తల మనస్తత్వమే అతనిలో ఉంది. ఉడుకురక్తంలో ఆదర్శాలు వల్లించినా క్రమంగా అతని అసలు మనస్తత్వం బయటపడింది. ఆదర్శం అభ్యుదయం అన్న పదాలు వల్లించినంత తేలికకాదు ఆచరించడం.

రాత్రంతా ఆలోచించుకొని పొద్దున లేచి తన బట్టలన్నీ జాగ్రత్తగా సర్దుకుంది.

'నేను వెళ్తున్నాను' భర్తకీ, అత్తకీ గట్టిగా చెప్పింది.

'శుభం తల్లి తొందరగా వెళ్లు' ఈసడించింది అత్త.


వెళ్లేముందు మీకోమాట. నా డబ్బు చూసి నన్ను పెళ్లి చేసుకోవడానికి అనుమతిచ్చారు మీ కొడుక్కి. అన్ని అవసరాలు తీరగానే నేనంటే అయిష్టం కలిగింది. ఇదేం బొమ్మలాట కాదు. మీరు కట్నం పేరుతో తీసుకున్న యాభైవేల రూపాయలు, నా దగ్గర్నుంచి తీసుకుని మీ కూతుళ్లకి అంటగట్టిన నగలు, చీరలు, నేను తెచ్చిన సామాన్లు మీ అబ్బాయి స్కూటరు, మీ అప్పులు తీర్చిన ఇరవై వేలు, అన్నీ కలిపి దాదాపు రెండు లక్షలు. అవన్నీ వెంటనే మా ఇంటికి పంపించే ఏర్పాటు చూడండి. లేకపోతే మా నాన్న వృత్తేమిటో తెలుసుగా. అన్ని విషయాలు కోర్టుద్వారా తేల్చుకొని, మిమ్మల్ని జైలుకు పంపాల్సి ఉంటుంది.

'ఇకపోతే మీకు' విశ్వం వైపు తిరిగింది.

మీరు చెప్పినట్టే అబార్షన్ చేయించుకుంటాను. ఎందుకంటే మీ పిరికి, స్వార్థపు రక్తం ప్రవహించే బిడ్డ నాకొద్దు. నా డబ్బు ఎరేస్తే మీలాంటివాళ్లు పదిమంది దొరుకుతారు నాకు. ఆ విషయం మీకు తెలుసు. ఇంక మీ రెండో పెళ్లి గురించి. నేను మీకు సెకండ్‌హ్యాండ్ అయినట్టు మీరు ఆ అమ్మాయికి సెకండ్‌హ్యాండ్ అవుతారేమో ఆలోచించుకోండి. ఈసారి వదిలెయ్యడం ఆ అమ్మాయి వంతవుతుంది' చరచరా బయటికి నడిచింది.

తెలతెలవారే ఆ వేకువ ఆమెకు శుభోదయాన్ని పలికి రెండుచేతులా ప్రేమగా ఆహ్వానించింది.

## అంతకన్నా ఘోరం



మనదేశంలో డాన్సర్స్ పరిస్థితి ఘోరంగా ఉంది. వాళ్ళు తమ యూనిట్‌లోని వాయిద్యకారులతో వ్యభిచారులకన్నా అన్యాయంగా వ్యవహరించాల్సి వస్తోంది. వ్యభిచారిణి తను ఇచ్చిన సుఖానికి డబ్బు అయినా తీసుకుంటుంది. డాన్సర్స్ నుండి మ్యూజీషియన్స్ డబ్బుతోపాటు, శరీర సుఖాన్ని కూడా తీసుకుంటున్నారు అంటూ ఆవేదనవ్యక్తం చేస్తోంది ప్రముఖ డాన్సర్ సోనాల్ మాన్‌సింగ్.